

GOVERNMENT OF TAMILNADU

మూడవ తరగతి

STANDARD THREE

ప్రథమాంతరం

TERM - I

తెలుగు వాచకం

TELUGU READER

Department of School Education

Untouchability is inhuman and a crime

Government of Tamil Nadu

First Edition - 2026

(Published under New Syllabus in Trimester Pattern)

Price : Rs.

A call can change your life (24×7 toll free helplines for children below 18 years)

If you are forced into Child Marriage or Child Labour, If you are Emotionally, Physically, Sexually Harassed or Abused,

If you feel unsafe dial CHILDLINE 1098 Night & Day

Caller details will be kept confidential

If you are feeling Threatened or being Abused or Harassed - Emotionally, Physically or Sexually, If you are feeling unsafe, If you need guidance for Examinations or Higher Education

14417 Education Information Centre

Dial 14417

Caller details will be kept confidential

Content Creation

State Council of Educational Research and Training

© SCERT 2026

Printing & Publishing

Tamil Nadu Textbook and Educational Services Corporation

Foreword

The early years of childhood are a time of wonder-when curiosity is boundless, imagination is vivid, and every experience becomes a step in the journey of learning. These textbooks for Classes 1 to 3 have been developed to honour this spirit, creating a learning experience that is joyful, meaningful, and engaging.

Developed as part of the **Tamil Nadu State Education Policy-2025**, these books mark a significant step towards strengthening foundational education in the State. The vision and direction provided by the **Hon'ble Minister for School Education** have ensured that the policy's emphasis on child-centred, competency-based, and inclusive learning is meaningfully reflected in these materials.

The leadership of the **Additional Chief Secretary,** School Education has been instrumental in ensuring the integration of 21st-century skills and knowledge, and in shaping the textbooks into engaging story-driven learning experiences.

This is further reflected in a competency-based approach to curriculum and assessment that moves beyond rote learning to foster deep conceptual understanding and meaningful application. The integration of value education to build character, along with life skills, art and motor skill development, enables the holistic development of the child.

The members of the High-Level Curriculum Expert Committee, the Chairperson and the members of the Curriculum Development Committee, have provided constant guidance, shaping and refining these materials through their insights and expertise, alongside the contributions of educators and practitioners acknowledged elsewhere in this book.

At this foundational stage, learning must build strong foundations while supporting the overall development of the child. These textbooks bring together a carefully designed set of features that make learning active, engaging, and meaningful:

- Opportunities for speaking and listening, building confidence in expression
- Activities that strengthen logical thinking and conceptual understanding
- Integrated spaces for reading and writing practice within lessons
- Fine and gross motor skill development through drawing, colouring, tracing, and movement-based tasks
- Simple avenues for independent learning and self-reflection

The books also integrate values and life skills, helping children develop empathy, cooperation, responsibility and confidence.

Learning is guided by a competency-based approach that moves beyond memorisation towards understanding and application. Assessment is embedded within the learning process, making it continuous, meaningful and supportive.

These textbooks are learning companions that invite children to explore, think and express. They represent a shared commitment to enabling every child to learn with joy, grow with confidence, and build a strong foundation for the future-advancing a vision of **"Education reimagined, inclusive, equitable, and future-ready".**

DIRECTOR

State Council of Educational
Research and Training (SCERT)
Tamil Nadu

THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a **SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC** and to secure to all its citizens:

JUSTICE, social, economic and political;

LIBERTY of thought, expression, belief, faith and worship;

EQUALITY of status and of opportunity;

and to promote among them all

FRATERNITY assuring the dignity of the individual and the unity and integrity of the Nation;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do **HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.**

జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబు సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే!

– రవీంద్రనాథ్ ఠాగూర్.

జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బంగాళ మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది. వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!



తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడందై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బముర
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్త్తుదుమే
వాళ్త్తుదుమే! వాళ్త్తుదుమే!

– 'మనోన్మణియం' పె.సుందరనార్.



తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంబించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

ప్రతిజ్ఞ



"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వేంకట సుబ్బారావు.

మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

ముందుమాట

తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తెలుగు భాష

పాఠ్యపుస్తక పరిచయం: తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం 2026 ప్రకారం రూపొందించిన కొత్త తెలుగు పాఠ్య పుస్తకంలోని ముఖ్యాంశాలు.

లక్ష్యం: ప్రాథమిక అక్షరాస్యతను కేంద్రంగా చేసుకొని పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు సమాజంతో కలిసి జీవించేలా మార్గ నిర్దేశం చేయడం జరిగింది. పాఠ్యప్రణాళిక పిల్లల సహజ సిద్ధమైన జిజ్ఞాసను ప్రోత్సహించేలా చిత్రకథలు, గేయాలు, అభ్యాసాలు, భాషాక్రీడలతో ఈ పుస్తకం రూపొందించబడింది. పిల్లలు అంతకుముందు నేర్చుకున్న విషయాలను గుర్తు చేసుకోవడానికి వీలుగా రంగురంగుల చిత్రాలు, ప్రహేళికలతో ఆకర్షణీయంగా రూపొందించబడింది.

అభ్యసన విధానం: ప్రతి పాఠ్యాంశం ఆలోచనలను రేకెత్తించే ప్రశ్నలతో ప్రారంభమవుతుంది. ఆ ప్రశ్నలకు సమాధానాలను విద్యార్థులే స్వయంగా వెతికి తెలుసుకునే విధంగా రూపొందించబడింది. దీనివల్ల వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం వంటి ప్రాథమిక భాషా నైపుణ్యాలు అలవడుతాయి.

నైపుణ్యాల అభివృద్ధి: అభ్యాసం చేద్దాం, సృజనాత్మక సమయం, మాట్లాడుదాం, రాద్దాం, నా వేదిక, నా మాట వంటి విభాగాలు విద్యార్థుల అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి తోడ్పడతాయి.

పఠన నైపుణ్యాల అభివృద్ధి: వేగంగా చదవడం, స్పష్టంగా చదవడం, చదివి ఆలోచించడం, పోల్చి చూడటం, ఉన్నత స్థాయి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వంటి విభాగాలు, (పాఠ్య సారాంశం – చదవండి – సమాధానం ఇవ్వండి) పిల్లలు స్వయంగా ఆసక్తితో వెతికి చదివేలా మార్గ నిర్దేశం చేస్తాయి.

రచనా నైపుణ్యాలు: చెప్పేది రాయడం (Dictation), చిత్రాన్ని చూసి రాయడం, అనుకరించి రాయడం, వంటి అభ్యాసాల ద్వారా పిల్లలలో రాయడం పట్ల ఆసక్తిని, నైపుణ్యాన్ని పెంపొందించేలా ఈ పుస్తకం రూపొందించబడింది. తరగతి గదిలో నెమ్మదిగా నేర్చుకునే పిల్లల కోసం ప్రతి పాఠం చివరలో 'నేనూ చదువుతాను' అనే ప్రత్యేక విభాగం ఉంది. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను పెంచుతుంది.

మూల్యాంకనం (Self Assessment): 'నేనే చేస్తాను', 'విని సమాధానం రాయండి' వంటి విభాగాలు సులభమైన సగటు, ఉన్నత స్థాయి ఆలోచన ప్రశ్నలను కలిగి ఉంటాయి. ఇవి పిల్లలు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా పరీక్షించుకోవడానికి సహాయపడతాయి.

నైపుణ్యాల అభివృద్ధి: ప్రాథమిక తరగతి పిల్లలకు అవసరమైన చలన నైపుణ్యాలు, విలువలు, జీవిత నైపుణ్యాలు, కళా నైపుణ్యాలను కేవలం పాఠాల రూపంలోనే కాకుండా చిత్రాలు, అభ్యాసాల ద్వారా కూడా అందించడం జరిగింది.

21వ శతాబ్ద నైపుణ్యాలు: అక్షరాస్యత, సృజనాత్మకత, పర్యావరణ అవగాహన, సమిష్టిగా పనిచేయడం, సమస్య పరిష్కారం, సంభాషణానైపుణ్యం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను రంగురంగుల చిత్రాలతో నేపథ్యానికి అనుగుణంగా వివరించబడ్డాయి.

బోధన వ్యూహాలు: పిల్లలు వ్యక్తిగతంగా, జంటగా లేదా బృందాలుగా ఉపాధ్యాయుని పర్యవేక్షణలో కృత్యాలు చేయడానికి అవసరమైన వివరణలు ఇవ్వబడ్డాయి.

లక్ష్యం: వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అనే ప్రాథమిక నైపుణ్యాలను దాటి పిల్లలను స్వతంత్రంగా ఆలోచించేలా, భాషను ఒక ఆయుధంగా మలచుకొనేలా చేయడమే ఈ పుస్తక ప్రధాన ఉద్దేశం.

ఉపాధ్యాయులకు విన్నపం: ఉపాధ్యాయులైన మీరు పాఠ్యపుస్తకాన్ని పిల్లలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని సరైన అభ్యాస ఫలితాలను పొందేలా మార్గ నిర్దేశం చేయండి.

విషయసూచిక

క్రమసంఖ్య	పాఠ్యాంశం	పుట సంఖ్య
1	1. నా పరిచయం	1
	2. అమ్మ	4
2	3. సంకల్పం	10
	4. తల్లీ భారతి వందనం	19
	5. చీమ చురుకుదనం	23
3	6. ఉగాది	36
	7. నీలిరంగు నక్క	48



1

1. నా పరిచయం

నా గురించి.....



నా పేరు _____

నాకు నచ్చిన వ్యక్తి పేరు _____

నాకు నచ్చిన ఆహారం _____

నాకు నచ్చిన ఆట _____

నాకు ఇష్టమైన స్నేహితులు _____

- నా తరగతి గదిలో నాకు నచ్చినది
- నా తరగతి గదిలో మార్చదలచినది
- నాకు నచ్చిన పని
- నేను నేర్చుకోవడానికి ఇష్టపడేది

1.1 నా దినచర్య



ఉదయం నిద్ర లేవగానే
యోగా చేస్తాను



వృద్ధులకు సహాయం
చేస్తాను



సాయంత్రం మొక్కలకు
నీళ్ళు పోస్తాను



గ్రంథాలయంలో పుస్తకాలు
చదువుతాను





కుటుంబంతో కలిసి
భోంచేస్తాను



స్నేహితులతో క్రికెట్టు
ఆడుకుంటాను



త్వరగా నిద్రపోతాను

నేనంటే నాకు చాలా ఇష్టం. ఎందుకంటే, నేను.

- [ ] చక్కగా మాట్లాడుతాను.
- [ ] నా భావాలను వ్యక్తపరుస్తాను.
- [ ] నేను ఇతరుల భావాలను గౌరవిస్తాను.
- [ ] సహాయం చేస్తాను.
- [ ] సమయాన్ని పాటిస్తాను.
- [ ] కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఇష్టపడతాను.

ధన్యవాదాలు

మీ దినచర్యను రాయండి

2. అమ్మ



అమ్మా అమ్మా మాయమ్మ
చల్లని మనసు నీదమ్మ
కమ్మని పలుకే మా అమ్మ
చల్లని చూపులే మా అమ్మ

చందమామను చూపించావు
గోరుముద్దలు తినిపించావు
ఊయలలో ఊగించావు
జోల పాట వినిపించావు

బుడి బుడి నడకలు నడిపించావు
చిలుక పలుకులు పలికించావు
పలక బలపం ఇచ్చావు
అక్షరాలను రాయించావు

కమ్మని కథలను చెప్పావు
పాటలు ఎన్నో పాడావు
నీతులు ఎన్నో నేర్పావు
బంగరు బాటను చూపావు.

1. అమ్మ పంచిన పండ్లు...



1. రవికి _____ పండు ఇచ్చింది.
2. సీతకు ఏ పండు ఇచ్చింది?
3. రాజు చేతిలో ఉన్న పండు పేరు ఏమి?
4. బుట్టలో ఉన్న పండ్ల పేర్లను కొన్నింటిని రాయండి.

2. పండ్ల పేర్లను వృత్తం గీసి గుర్తిద్దాం.

వ	సం	అ	నా	స
సీ	జా	ర	రిం	నే
తా	మ	టి	జ	రే
ఫ	ద్రా	క్ష	పం	డు
లం	త	మా	మి	డి

1. జామ
2. అనాస
3.
4.
5.
6.
7.
8.

3. పదాలను గుర్తించి రాద్దాం.



పుస్తకం

4. సవరించి రాద్దాం.

1. వెన్నెల నల్లగా ఉంటుంది : వెన్నెల తెల్లగా ఉంటుంది

2. చింతకాయ తియ్యగా ఉంటుంది : _____

3. వక్క పొగరుగా ఉంటుంది : _____

4. చేప నేలమీద ఈదుతుంది : _____

5. పోట్లాడడం ఒప్పు : _____

5. చిత్రాలను చూసి వాక్యాలను రాద్దాం.



ఎక్కింది

కోతి చెట్టు ఎక్కింది



మేసింది



కొరికింది



ఆడారు

6. పూరిద్దాం.

1. నెమలి _____ చేస్తుంది.



2. పువ్వులు అందంగా _____.



3. తీగ చెట్టుకు _____.



4. కోళ్లు _____ తింటున్నాయి.



5. రాము పక్షులకు _____ పెట్టెను.



6. ఆవు పచ్చిక _____.



7. తుమ్మెద _____ తాగుచున్నది.

2.1 నా కుటుంబం



పృథ్వికి బంధుత్వం ఏమిటి?



అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ జ చ ఛ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ వ శ ష హ స క్ష

ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థులకు

నేను చదవగలను

అ ఎ ఋ ఏ ఊ
ఇ ఓ అ ఐ
ఒ
ఔ ఈ
ఉ అః ౠ అం

గ జ ఛ య చ ఠ ఞ బ
క చ జ డ ఢ
ఘ శ ణ హ
మ ర ష ఈ ధ ట ప
త ల వ అ ఘ ఝ
ద స ఱ
ధ న ఋ ఫ ఖ థ ళ ఙ

ఆడు ఏడు స్వరములు ఆట అనగ
మన
నటన ఊగు నగ
రమ అమల ఊయల

మన నటన
రమ ఆట
అమల నగ

ఆడు ఆడు
ఆటలు ఆడు

ఊగు ఊగు
ఊయల ఊగు

ఏడు ఏడు
స్వరములు ఏడు

2 3. సంకల్పం

ఒక అందమైన అడవిలో జంతువులు పక్షులు కలిసి మెలసి జీవిస్తున్నాయి. ఒక చిన్న పిచ్చుక ఆహారం కోసం తిరుగుతుండగా ఉన్నట్లుండి అడవిలో కొన్ని చెట్లు భగభగ మండుతుండడం చూసింది.అదే సమయంలో ఆ మంటలను గమనించిన జంతువులు, పక్షులు హా..హా.. కారాలు చేస్తూ భయంతో అటు ఇటు పరిగెత్తాయి. ఈ సంఘటనను చూసిన పిచ్చుకకు మెరుపులాంటి ఆలోచన తట్టింది.అప్పుడు ఆ పిచ్చుక ఏం చేసి ఉంటుంది?



అయ్యో! ఎంత అపాయం ముంచుకొచ్చింది!



ఎలాగైనా! ఈ భగభగ మండే మంటను ఆర్పడానికి ప్రయత్నిస్తాను.



ప్రయత్నిస్తే సాధ్యం కానీదంటు ఏదీ లేదు!



నా ఈ ఆకుల గూటితో నీటిని తీసుకుని వచ్చి మంటను ఆర్పుతాను.



ఈ నీళ్లను త్వర త్వరగా నింపుకొని రివ్వున వెళ్లాలి.



అరె మృగరాజా! అలా చూడు ఆ చిన్న పిచ్చుక ఎంత తెలివిలేని పని చేస్తున్నదో!

ఓయ్..! పిచ్చుక ఆగు మా వంటి బలవంతులకే కాని పని నీవల్ల అవుతుందా?



వీరి మాటలు పట్టించుకోకూడదు నా ప్రయత్నం నేను చేశాను. హమ్మయ్య! మంటలు ఆరుతున్నాయి.


ఎంత ఆశ్చర్యం మంటలు ఆరుతున్నాయి! పిచ్చుక సంకల్పం వృధా కాలేదు.


ఈ చిన్న పిచ్చుకకు కలిగిన ఆలోచన మనకు రాలేదే! రండి అందరూ కలిసి మంటలు ఆర్పి మన అడవిని కాపాడుకుందాం!


హమ్మయ్య!అంతా కలిసి ఎలాగో మంటలు ఆర్పాం పిచ్చుక సంకల్పం అందరికీ ఆదర్శమైంది.
చూశారా పిల్లలూ! పిచ్చుక చిన్నదైనా దాని సంకల్పం ఎంత గొప్పదో!

చేసి అభ్యసిద్ధాం



1. కథలో ఉన్న రెండక్షరాల పదాలు రాయండి.

1 ——————————

2 ——————————

3 ——————————

4 ——————————

5 ——————————

2. మూడక్షరాల పదాలు రాయండి.

1 ——————————

2 ——————————

3 ——————————

4 ——————————

5 ——————————

3. చిత్రానికి రంగులు వేయండి.



4. చదవండి – జవాబివ్వండి.

సంకల్పం



అందమైన అడవిలో జంతువులు, పక్షులు జీవిస్తున్నాయి.

చిన్న పిచ్చుక ఆహారం కోసం వెతుకుతుంది

అడివి భగభగ మంటూ కాలుతుంది.

జంతువులు, పక్షులు, భయంతో నలుమూలలా పరుగెడుతున్నాయి.

పిచ్చుక ఏటి దగ్గరకు వెళ్లి నీరు తెచ్చింది.

జంతువులు, పక్షులు హేళన చేసి నవ్వాయి.

పిచ్చుక మంటను ఆర్పింది.

జంతువులు, పక్షులు ఏటి వద్దకు వెళ్లి నీరు తెచ్చాయి.

అన్నీ కలిసి మంటలు ఆర్పాయి.

జంతువులు ,పక్షులు అన్నీ కలిసి సంతోషంగా గంతులేశాయి.

చదవడానికి పట్టిన సమయం.

1. __:__ 2. __:__ 3. __:__

1. పిచ్చుక నీటి కొరకు ఎక్కడికి వెళ్ళింది?

ఏరు ☐ బావి ☐ చెరువు ☐ అడవి ☐

2. అడవి _____ మంటూ కాలింది.

భగభగ ☐ ధగధగ ☐ రుసరుస ☐ గబగబ ☐

5. చెప్పింది రాయండి.

6. కథను క్రమ పద్ధతిలో రాద్దాం.

- కాకి ఒక ఉపాయం ఆలోచించింది.
- రక్షకభటులు పామును చంపి హారం తీశారు.
- ఒక చెట్టుపై కాకి నివసిస్తూ ఉండేది.
- కాకి సంతోషంగా జీవించింది.
- దాని గుడ్లను తరచుగా ఒక పాము తినేస్తూ ఉండేది.
- రాణిగారి బంగారు హారాన్ని పాము పుట్టలో పడేసింది.





1. ఒక చెట్టుపై కాకి నివసిస్తూ ఉండేది

2. _____

3. _____

4. _____

5. _____

6. _____

7. వాక్యాన్ని నిర్మిద్దాం.

ఊగుతున్న

ఊయల

ఉమ

ఊయల ఊగుతున్న ఉమ.

కొలనులో

విరబూసిన

కలువలు

_____, _____, _____

మృదుల

మల్లె మొగ్గ

చేతిలో

_____, _____, _____

దొండపండు

కాకి

ముక్కుకు

_____, _____, _____

8. కొనసాగించి రాయండి.

నింగిని విరిసిన వెన్నెల

వెన్నెల మాటున జాబిలి

జాబిలి చుట్టూ తారలు

తారలు చిమ్మిన వెలుగులు

వెలుగులు నింపే పిల్లలు

పిల్లలు ఇంటికి నవ్వులు

నవ్వులు పంచే సిరులు

_____

_____

_____

_____



9. సరియైన చిత్రం ఏది.

నేను ఒక పక్షిని

చెట్టు మీద ఉంటాను

అందమైన గూడు కడతాను

నేనెవరు?







10. నీకు అపాయం ఎదురైతే ఎలా ఎదుర్కొంటావు.

అభ్యసన పయనం

సృజనాత్మక సమయం.



ఊహించి కథ చెబుతాను

- పిచ్చుకకు సంబంధించే మరో కథ రాయండి.
- సీతాకోకచిలుకకు పలు రంగులు ఎలా ఏర్పడ్డాయి?
- మేఘాలలోకి నీరు ఎలా చేరుతుంది?

నేను నేర్చుకున్నది



1. చిత్రాన్ని చూసి మాట్లాడగలను ☐
2. అక్షరాల విభాగాన్ని తెలుసుకున్నాను ☐
3. కథ ముగింపును మార్చి చెప్పగలను ☐

మీకు నచ్చిన చిత్రాన్ని గీయండి.

4. తల్లీ భారతి వందనం

తల్లీ భారతి వందనము
నీ ఇల్లే మా నందనము
మేమంతా నీ పిల్లలము
మీ చల్లని ఒడిలో మల్లెలము

చదువులు బాగా చదివెదమమ్మా
జాతి గౌరవం పెంచదమమ్మా
తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మ

కులమత భేదం మరిచెదము
కలతలు మాని మెలిగెదము
మానవులంతా సమానమంటూ
మమతను సమతను పెంచెదము

తెలుగుజాతికి అభ్యుదయం
నవ భారతికి నవోదయం
భావి పౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం



-దాశరథి కృష్ణమాచార్యులు

1. క్రింది ఖాళీలను పూరించండి.

1. _____ మాని మెలిగెదము.
2. పిల్లలు _____ ఒడిలో మల్లెలు.
3. మమతను _____ పంచెదము.
4. మానవులంతా _____.

2. క్రింది వానికి జవాబులు రాయండి.

1. ఎల్లవేళలా ఎవరిని కొలవాలి?

   జ _____

2. మానవులందరికీ వేటిని పంచాలి?

   జ _____

3. దేనిని మరచి మెలగాలి?

   జ _____

అచ్చులు-16

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

హ్రస్వాలు

అ ఇ ఉ ఋ ఎ ఒ

దీర్ఘాలు

ఆ ఈ ఊ ౠ ఏ ఐ ఓ ఔ

ఉభయాక్షరాలు

అం అః



ఒకటి

హల్లులు-36

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద
ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ వ శ ష స హ క్ష

పరుషాలు

క ట ప
చ త

సరళాలు

గ డ బ
జ ద

రంగు వేసి వాక్యాలను రూపొందించి రాయండి.



1. హంస నీటిలో ఈదుతున్నది.

నాకు నచ్చిన పక్షులు మరియు జంతువులు ✓ చేస్తాను.



సింహం ◯



పిల్లి ◯



జింక ◯



ఏనుగు ◯



కుక్క ◯



మేక ◯



చిలుక ◯



పావురం ◯



నెమలి ◯

5. చీమ చురుకుదనం



చీమ ఎంతో నేర్పరి
చూపు కెంతో చిన్నది
చురుకు లోన గొప్పది
పొదుపు చేస్తూ ఉంటది

వరుస కట్టి వచ్చును
వరుసలోనె వెళ్ళును
కలిసి మెలిసి ఉండును
బలగంతో తిరుగును

ఆగకుండా వెళ్ళును
బరువు లెన్నో మోయును
పనిని పూర్తి చేయును
గమ్యానికి చేరును

చీమను చూసి నేర్చుకో
బద్ధకాన్ని వదులుకో
చురుకుగా మసలుకో
విజయాన్ని అందుకో

చేసి చూద్దాం

1. అర్థాలను గుర్తించి రాయండి.

సమూహం మార్గం క్రమం నైపుణ్యం కూడ పెట్టుట

1. బలగం _____
2. నేర్పరితనం _____
3. గమ్యం _____
4. వరుస _____
5. పొదుపు _____

2. వ్యతిరేక పదాలను గుర్తించండి.

1. బరువు	×	బద్ధకం
2. చురుకు	×	అగమ్యం
3. జయం	×	దుబారా
4. గమ్యం	×	తేలిక
5. పొదుపు	×	అపజయం

1. _____
2. _____
3. _____
4. _____
5. _____

3. పాటలో ఉన్న పదాలను రాయండి.



1. _____
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____
9. _____
10. _____

4. గేయంలో గీత గీసి రాయండి.

1. ఒకే శబ్దంతో ముగిసే పదాలు

   _____, _____

2. పాఠం ద్వారా కొత్తగా తెలుసుకున్న పదాలు

   _____, _____, _____

5. చీమ నేను.

చీమలా చురుకుగా ఉంటాను

- పొదుపు నేర్చుకుంటాను
- కలిసి మెలిసి ఉంటాను
- అందరి మెప్పు పొందుతాను



నా అభిరుచి

_____

_____

_____

_____



6. కొనసాగించి రాయండి.

పచ్చ పచ్చని పైర్లతో గ్రామం కళ కళ లాడింది.
ఎర్ర ఎర్రని చిగుర్లతో మామిడి పూత పూసింది.
రంగు రంగుల పువ్వులతో తోట విరబూసింది.
తళుకు తళుకుమనే తారలతో ఆకాశం మెరిసింది

_____

_____

_____

_____

1. గ్రామం ఎలా కళ కళ లాడింది _____.
2. ఎర్ర ఎర్రని చిగుర్లతో _____ పూసింది.
3. ఆకాశం _____ మెరిసింది.

7. ఆలోచించి జవాబిస్తాను.



: అమ్మా! ఈ పువ్వులు చాలా సువాసనగా ఉన్నాయి.



: అవును సీత! నేను తాజా పూలను తీసుకొచ్చాను.

8. అమ్మ పువ్వులు తెచ్చిన స్థలం ఏది?



సంత ☐



ఇల్లు ☐



పూల తోట ☐

మీకు తెలిసిన ఏకవచన, బహువచన పదాలు రాయండి.

ఏకవచనము	బహువచనము
పువ్వు	పువ్వులు
గ్రామం	గ్రామాలు
చీమ	చీమలు
చెట్టు	చెట్లు
ఆవు	ఆవులు
రంగు	రంగులు

ఏకవచనము	బహువచనము

9. బొమ్మలు చేస్తాను, ప్రదర్శిస్తాను, వివరించి చెబుతాను.



10. చేసిన వాటిలో నచ్చిన కృత్యం ఏది?



☐

చదవడానికి పట్టిన సమయం

1. ___:___ 2. ___:___ 3. ___:___

☐

సృజనాత్మక సమయం



☐

1. పాటలో ఉన్న పదాలను రాయండి.

1	———	———	6
2	———	———	7
3	———	———	8
4	———	———	9
5	———	———	10

ఒకే విధంగా ఉన్న పదాల ఎన్నిక

☐

అభ్యసన పయనం

సృజనాత్మక సమయం.

చీమ గేయానికి ప్రతి జట్టు ఒక రాగాన్ని రూపొందించి పాడవచ్చు.



నేను నేర్చుకున్నవి



1. నాకు నచ్చిన రాగంతో పాడుతాను. ☐
2. తొందరగా చదివి ముగిస్తాను ☐
3. చెప్పిన పదాలను రాస్తాను. ☐

1. పదాన్ని కనుగొనండి.

- ఇది ఒక పండు
- చివరి రెండు అక్షరాలు – నిమ్మ
- ఇది మూడుక్షరాల పదం

దానిమ్మ



మేము కనుగొన్నాం



మీరు ముగింపు చెప్పండి

- ఇది ఒక జంతువు నుండి దొరుకుతుంది.
- చివరి రెండు అక్షరాలు 'పాలు'.
- ఇది నాలుగు అక్షరాల పదం.

2. తగిన అక్షరాన్ని రాయండి.

టు క కా

పరుషాలతో పూరించండి

కాటుక



మేము రాశాం



మీరు రాయండి

ల డ పా గ మీ

సరళాలతో పూరించండి

పాలమీగ___

3. చిత్రానికి తగిన వాక్యాలను కనుగొనండి.



జింకపిల్ల

- గెంతుచున్నది. ☐
- మేత మేయుచున్నది. ☐
- కూర్చుని ఉన్నది. ☐

4. చిత్రానికి తగిన వాక్యాలను కనుగొనండి.



మేము కనుగొన్నాం

మీరు కనుగొనండి



పక్షి

- ఆకాశంలో ఎగురుచున్నది. ☐
- పండు తినుచున్నది. ☐
- ఇంటి పైన ఉన్నది ☐



5. చిత్రానికి రంగులు వేయండి.



ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థులకు

6. నేను చదువుతాను.

త స బ ఖ హ న

వ గ

మ చ క ప

డ ల జ శ

లత పలక బలవంతం తమలపాకు

తల బలపం తలపాగా కమల నడక

జడ గడప చందమామ జలజ నేత్ర

కల ధమరుకం శనగలు బడిగంటలు

కమలం కలహంస పదపేటిక

ధనస్సు

ఇంద్రధనస్సు

ఏడు రంగుల ఇంద్రధనస్సు

హంస

తెల్లని హంస

అందమైన తెల్లని హంస

సముద్రం ఇచ్చిన మేఘం
మేఘం తెచ్చిన వర్షం
వర్షం ఇచ్చిన నీరు

కమ్మని పలుకులు
పలికే చిలక
చిలుక నోటిలో కమ్మని ఫలం

ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థులకు

7. నేను చదువుతాను.

కా జా హ సా బా రా

నా వా గా పా మా శా

చా యా తా లా

కాకి నాగలి వానరం బాల బాలికలు

చాప గాడిద సాగరం కాకరకాయ

రాళ్లు రాగం జామకాయ సాధు జంతువు

మామ యాగం బాటసారి గానుగ ఎద్దు

తాత బాణం పాలపిట్ట మామిడి పూత

ఆడుదాం

ఆట ఆడుదాం

ఆనందంగా ఆట ఆడుదాం

పాడుదాం

పాట పాడుదాం

మనమందరం పాట పాడుదాం

వాన వాన జోరు వాన.

రాగం రాగం కూనిరాగం.

పాట పాట లాలిపాట.

నాడి నాడి జీవనాడి.

కాయ కాయ జామకాయ.

రాయి రాయి నాపరాయి.

గాలి గాలి చల్లగాలి.

చాప చాప తెరచాప.

8. చిత్రాన్ని చూసి మాట్లాడదాం.



మీకు నచ్చిన జంతువులు, పక్షుల పేర్లను రాయండి.

9. చదివి జవాబివ్వండి.

1. హ్రస్వాలతో ప్రారంభమయ్యే అక్షరాలను రాయండి

ఆవు
ఇల్లు

_____

_____

అమ్మ
ఏలకులు

2. వాక్యానికి తగిన చిత్రాన్ని గుర్తించండి.

- చిలక జామపండు కొరకుతున్నది



☐



☐



☐

10. నేను నేర్చుకున్నది.



- చిత్రాన్ని చూసి మాట్లాడగలను ☐
- అక్షరాల విభాగాన్ని తెలుసుకున్నాను ☐
- కథ ముగింపును మార్చి చెప్పగలను ☐

3

6. ఉగాది

చైత్ర తన తల్లిదండ్రులు మరియు సోదరినితో కలిసి ఉగాదికి తన నాన్నమ్మ ఇంటికి బయలుదేరింది. అది ఒక అందమైన కుగ్రామం. చైత్రకు నాన్నమ్మగారి ఊరంటే చాలా ఇష్టం. ఎటు చూసిన పచ్చదనం, పక్షుల కిలకిలలు, గలగలపారె సెలయేరులతో మిలమిల మెరుపులతో ఆ ఊరు మనోహరంగా ఉంటుంది. చైత్ర తన ఊరు ఎప్పుడెప్పుడు వస్తుందా! అని ఎదురు చూడసాగింది. కొన్ని గంటల ప్రయాణం తర్వాత చైత్ర తన నాన్నమ్మ ఇంటికి చేరుకుంది.





నాన్నమ్మ గారి ఇల్లు మామిడి తోరణాలతో బంతిపూల మాలలతో రమ్యంగా అలంకరించి ఉంది. మరుసటి రోజే ఉగాది. ఆ రోజు కార్తీక్ , చైత్రలు ఉదయాన్నే లేచి చకచకా తలంటి స్నానాలు చేసి కొత్త బట్టలను వేసుకొని దేవున్ని ప్రార్థించి తియ్య తియ్యని పిండివంటలు , ఉగాది పచ్చడిని తిని చక్కగా తమ స్నేహితులతో ఆడుకొని సమయానికి తమ నాన్నమ్మతో కబుర్లకు దిగారు. మరి..... వాళ్లు కబుర్లను మనం కూడా విందామా!.....



కొత్త సంవత్సరమా! అదేంటి నాన్నమ్మ అది జనవరిలో కదా

నిజమే! కానీ అది ఆంగ్లనెల, తెలుగు నెల కాదుగా!



తెలుగు నెల ఏంది నాన్నమ్మ! ఇదేదో కొత్తగా ఉందే!

అరే మీకు ఆ విషయం తెలియదా! ఆంగ్ల మాసాల వలె తెలుగు మాసాలు కూడా 12 ఉన్నాయి.



తెలుగు నెలలే కాదు పిల్లలూ! తెలుగువారికి సంవత్సరాలు 60 కూడా ఉన్నాయి

తెలుగు నెలలా!




12 నెలలూ 60 సంవత్సరాలా? నాన్నమ్మ మాకు వాటి గురించి చెప్పవా
సరే చెబుతాను వినండి...


నాన్నమ్మ వాటిలో కొన్ని మా పేర్లు లాగానే ఉన్నాయి
నెలల పేర్లని మీకు పేరుగా పెట్టాను హా..హా..


మరి వాటికి ఆ పేర్లు ఎలా వచ్చాయి
నక్షత్రాల ఆగమనం బట్టి తెలుగు నెలలకు పేర్లు ఏర్పడ్డాయి పిల్లలూ!


తాతయ్య గారు ఒక చిత్రపటాన్ని మీకోసమే కొన్నారు ఆ చిత్రపటంలో వరుసగా వాటి పేర్లు ఉన్నాయి వెళ్లి చూడండి.
అవునా నాన్నమ్మా! మరి 60 సంవత్సరాల పేర్లు కూడా చెబుతారా





తెలుగు నెలలు - 12	
1	చైత్రం
2	వైశాఖం
3	జ్యేష్ఠం
4	ఆషాడం
5	శ్రావణం
6	భాద్రపదం
7	ఆశ్వయుజం
8	కార్తీకం
9	మార్గశిరం
10	పుష్యం
11	మాఘం
12	ఫాల్గుణం



తెలుగు సంవత్సరాలు 60

1	ప్రభవ	21	సర్వజిత్తు	41	ప్లవంగ
2	విభవ	22	సర్వధారి	42	కీలక
3	శుక్ల	23	విరోధి	43	సౌమ్య
4	ప్రమోదూత	24	వికృతి	44	సాధారణ
5	ప్రజోత్పత్తి	25	ఖర	45	విరోధికృతు
6	అంగీరస	26	నందన	46	పరీధావి
7	శ్రీముఖ	27	విజయ	47	ప్రమాదీచ
8	భావ	28	జయ	48	ఆనంద
9	యువ	29	మన్మథ	49	రాక్షస
10	ధాత	30	దుర్ముఖి	50	నల
11	ఈశ్వర	31	హేవిళంబి	51	పింగళ
12	బహుధాన్య	32	విళంబి	52	కాలయుక్త
13	ప్రమాది	33	వికారి	53	సిద్ధార్థి
14	విక్రమ	34	శార్వరి	54	రౌద్రి
15	వృష	35	ప్లవ	55	దుర్మతి
16	చిత్రభాను	36	శుభకృతు	56	దుందుభి
17	స్వభాను	37	శోభకృతు	57	రుధిరోద్గారి
18	తారణ	38	క్రోధి	58	రక్తాక్షి
19	పార్థివ	39	విశ్వావసు	59	క్రోధన
20	వ్యయ	40	పరాభవ	60	అక్షయ

అభ్యసిద్ధాం

1. అర్థాలను గుర్తించి రాయండి.

చుక్కలు	నెల	అందం	చిన్నగ్రామం	రాక

1. ఆగమనం _____
2. మాసం _____
3. మనోహరం _____
4. కుగ్రామం _____
5. నక్షత్రం _____



2. కథలో గల పదాలను రాయండి.

1	_____	6	_____
2	_____	7	_____
3	_____	8	_____
4	_____	9	_____
5	_____	10	_____

ఎక్కువ పదాలను ఒకే విధంగా రాసిన స్నేహితుడు _____

ఒకే విధంగా రాసిన పదాల సంఖ్య _____

3. పాఠంలో నీకు నచ్చిన పదాలను గీత గీసి రాయండి.

1. _____.	6. _____.	11. _____.
2. _____.	7. _____.	12. _____.
3. _____.	8. _____.	13. _____.
4. _____.	9. _____.	14. _____.
5. _____.	10. _____.	15. _____.

4. మాట్లాడుదాం

నాకు నచ్చిన మాసం



5. చదివి జవాబు లివ్వండి.

పద పేటిక

నాన్నమ్మ పిండివంటలు పచ్చదనం పక్షులు రమ్యం

తోరణాలు ప్రయాణం మనోహరం నక్షత్రాలు గమనం

అలంకరణ సంధ్యా సమయం కబుర్లు కుగ్రామం సోదరుడు

ఘుమ ఘుమ

1. రాత్రి వేళల్లో ఆకాశంలో మెరిసేవి _____

2. పండుగ సమయంలో గడపకు కట్టేవి _____, _____

3. ఎక్కువ అక్షరాలను కలిగిన పదాలు _____,

_____, _____, _____

4. పదపేటికలో నీకు నచ్చిన పదంతో సొంత వాక్యం రాయండి

_____

అన్ని పదాలను త్వరగా చదివాను

6. చదవండి : జవాబివ్వండి.



ఉగాది

ఇది తెలుగువారి తొలి పండుగ

కొత్త సంవత్సరం ప్రారంభం ఇది

చైత్ర నాన్నమ్మ ఇంటికి వెళ్ళింది

ఊరంతా పచ్చగా ఉంది.

ఇల్లంతా రమణీయంగా ఉంది

కొత్త బట్టలతో పిండివంటలతో పండుగ జరుపుకొంది.

నాన్నమ్మ 12 తెలుగు నెలల పేర్లు చెప్పింది

విని చైత్ర నమ్మలేక ఆశ్చర్యపడింది

నక్షత్ర గమనాన్ని బట్టి పేర్లు పెట్టారని తెలుసుకొంది

నాన్నమ్మకు ధన్యవాదాలు తెలియజేసింది.

చదవడానికి పట్టిన సమయం.

1. __:__ 2. __:__ 3. __:__

జవాబివ్వండి.

1. నక్షత్ర గమనాన్ని బట్టి వేటికి పేర్లు పెట్టారు?

   జ _____

2. చైత్ర ఉగాది పండుగను ఎలా జరుపుకుంది?

   జ _____

7. చెప్పగా విని రాయండి.

8. ఆలోచించి జవాబిస్తాను.

చైత్ర తన స్నేహితురాలైన మధురిమ ఇంటికి వెళ్ళింది. ఆమె ఇంటి ముందు ఒక సెలయేరు ప్రవహించేది. చైత్ర, మధురిమ ఆ నదిలో ఈత కొట్టి ప్రక్కనే ఉన్న ఈత చెట్లకు గల పండ్లను తిని ఆనందించారు.

1. చైత్ర ఎక్కడికి వెళ్లింది? _____

2. చైత్ర స్నేహితురాలి పేరు ఏమిటి? _____

3. స్నేహితులిద్దరూ కలిసి ఏం పండ్లను తిన్నారు? _____

ఉగాది పచ్చడితో ఉన్న చైత్ర చిత్రాన్ని గుర్తించండి.



☐



☐



☐

9. చైత్ర మరియు నేను.

చైత్రకు నచ్చినవి...

- నాన్నమ్మగారి ఊరు ఇష్టం.
- నాన్నమ్మతో కబుర్లు చెప్పడం ఇష్టం.
- ఉగాది పండుగ అంటే ఇష్టం.

నాకు నచ్చినవి

_____

_____

_____

_____

10. వ్యతిరేక పదాలను చెబుదాం.



వ్యతిరేక పదాలను రాయండి.

కొత్త	×	పాత	చిన్న	×	పెద్ద	పగలు	×	రాత్రి
ప్రారంభం	×	ముగింపు	త్వరగా	×	ఆలస్యం	లోపల	×	వెలుపల
గ్రామం	×	పట్టణం	ఇష్టం	×	అయిష్టం	మిత్రుడు	×	శత్రువు

1. చైత్రకు తన నానమ్మ ఊరంటే చాలా ఇష్టం కానీ పట్ను జీవితం అంటే _____.
2. చైత్ర ,కార్తీక్ రాత్రి పూట త్వరగా నిద్రించి, _____ త్వరగా నిద్రలేచారు.
3. చైత్ర తన తల్లిదండ్రులతో పెద్ద పట్నంలో ఉంటుంది.
   ఆమె నానమ్మ _____ లో ఉంటుంది.

అభ్యసన పయనం

11. సృజనాత్మక సమయం.

- పాఠ్య కథను చెప్పవచ్చు.
- కొత్త కథను రూపొందించి చెప్పవచ్చు.



12. అక్షరాలను క్రమపరచి అర్థవంతమైన పదాలను రాయండి.

1. గా ఉ ది _____
2. ట వం డి పిం లు _____
3. ఘు మా సం మా _____
4. తె గు నె లు ల _____
5. నో హ మ రం _____

13. జవాబివ్వండి.

1. తెలుగు నెలలు ఎన్ని?

జ _____

2. తెలుగు నెలలలో మొదటిది ఏది?

జ _____

3. చైత్ర ఉగాది పండుగను ఎలా జరుపుకుంది?

జ _____

4. ఉగాది పండుగ ప్రత్యేకత ఏమిటి?

జ _____

నేను నేర్చినవి



1. చదివిన కథను చెప్పడానికి తెలుసు. ☐
2. వ్యతిరేక పదాలను కనుగొనడానికి తెలుసు. ☐
3. చిత్రాన్ని చూసి మాట్లాడడానికి తెలుసు. ☐

7. నీలిరంగు నక్క



పూర్వం దండకారణ్యంలో చండారవమనే ఒక నక్క ఉండేది. ఆ నక్క ఆహారం కోసం వెతుకుతూ పొరపాటున ఒక గ్రామంలోకి ప్రవేశించింది. నక్కను చూడగానే ఊరిలోని కుక్కలు గట్టిగా మొరుగుతూ దాని వెంటపడ్డాయి. కుక్కల నుండి తప్పించుకోవడానికి ఆ నక్క పరిగెత్తుతూ వెళ్లి ఒక ఇంటి పెరటిలో ఉన్న ఒక పెద్ద అద్దకపు బానలోకి దూకింది. దాని నిండా నీలిరంగు నీళ్ళున్నాయి. కుక్కలు వెళ్లిపోయిన తర్వాత నక్క బయటకు వచ్చింది. అప్పటికే బానలోని నీలిరంగు నక్క ఒంటికి బాగా అంటుకోవడంతో నక్క పూర్తిగా నీలిరంగులోకి మారిపోయింది.





నీలి నక్క అరణ్యానికి వచ్చింది. నీలి నక్కను చూడగానే అది ఏ వింత జంతువు అని మిగిలిన జంతువులన్నీ భయపడ్డాయి. ఇది గమనించిన నక్కకు ఒక ఉపాయం తట్టింది. గంభీరంగా ఇలా అంది. మిత్రులారా భయపడకండి. మిమ్మల్ని పాలించడానికి సాక్షాత్తు ఆ దేవుడే నన్ను పంపించాడు. నేనే మీ రాజు అంది. నక్క మాటలు నమ్మిన పిల్లి, సింహం, ఏనుగు వంటి జంతువులు కూడా సేవ చేయడం మొదలు పెట్టాయి.

నక్కకు కావలసిన ఆహారాన్ని జంతువులన్నీ కలిసి తెచ్చి ఇచ్చేవి. అది సుష్టిగా తింటూ రాజభోగాలు అనుభవించసాగింది. ఈ విధంగా కొంతకాలం గడిచింది.



ఒకరోజు నక్క సింహాసనం మీద కూర్చుని ఉండగా దూరంగా ఉన్న నక్కల గుంపు గట్టిగా ఊళలు వినడం మొదలుపెట్టాయి. ఊళ శబ్దం వినగానే నీలి నక్క తన్ను తాను మర్చిపోయి, రాజునన్న విషయం పక్కన పెట్టి ఊళ వేయడం మొదలు పెట్టింది. నక్క అరుపు వినగానే మిగిలిన జంతువులన్నీ అక్కడకు చేరాయి. ఇంతలో జోరున వర్షం కురవసాగింది. వర్షంలో తడవడం వల్ల శరీరం పైన నీలిరంగు అంతా కొట్టుకుపోయి అసలు రంగు బయటపడింది. నక్కను చూడగానే జంతువులన్నీ కలిసి జిత్తులమారి నక్క ఎంత మోసం చేసింది అంటూ ఒక్కసారిగా దానిపై దాడి చేసి తరిమేసాయి.



నీతి : మోసం ఎక్కువకాలం దాగదు

ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. నక్క నీలిరంగుగా ఎలా మారింది?

   జ _____

2. నక్క జంతువులకు తాను ఎవరని చెప్పుకుంది?

   జ _____

3. నక్క అసలు రూపం ఎలా బయటపడింది?

జ _____

4. ఈ కథ ద్వారా మీరు తెలుసుకున్న నీతి ఏమి?

జ _____

అభ్యసిద్ధాం

1. కింది పదాలకు అద్దాలను కనుగొని రాయండి.

అడవి	పెద్ద కుండ	రంగులు వేసే ప్రక్రియ	నక్క అరుపు	తృప్తిగా

1. ఊళ _____
2. అద్దకం _____
3. అరణ్యం _____
4. సుష్టుగా _____
5. బాన _____

2. కథలోని పదాలను రాయండి.

1 _____ 6 _____

2 _____ 7 _____

3 _____ 8 _____

4 _____ 9 _____

5 _____ 10 _____

ఎక్కువ పదాలను ఒకే విధంగా రాసిన స్నేహితుడు _____

ఒకే విధంగా రాసిన పదాల సంఖ్య _____

3. పద పట్టిక.

నక్క	అడ్డకం	సింహాసనం	రాజభోగాలు
బాన	అరణ్యం	జంతువులు	జిత్తులమారి
పులి	ఏనుగు	తడవడం	దండకారణ్యం
సింహం	ఉపాయం	కొంతకాలం	చండారం

1. అడవికి రాజు _____.
2. నక్క పేరు _____.
3. అడవికి సంబంధించిన పదాలు

4. చదవండి, జవాబు ఇవ్వండి.

- ఒక అడవిలో చండారవమనే నక్క ఉండేది. దారి తప్పి ఒక గ్రామంలోకి ప్రవేశించింది.
- కుక్కలు తరమగా ఒక తొట్టిలోకి దూకింది.
- దాని శరీరం నీలంగా మారిపోయింది.
- అడవి జంతువులన్నీ భయపడ్డాయి.
- నీలి నక్క రాజుగా ప్రకటించుకుంది.
- జంతువులన్నీ సేవ చేయసాగాయి.
- ఒకరోజు బోరున వర్షం కురిసింది.
- నక్క మోసం బయట పడింది.
- అడవి జంతువులన్నీ నక్కను తరిమేసాయి.



చదవడానికి పట్టిన సమయం

1. __:__ 2. __:__ 3. __:__

1) జంతువులు ఉండే చోటు _____.

2) అచ్చులతో మొదలయ్యే పదాలు _____, _____, _____.

3) న గుణింత పదాలను రాయండి _____, _____, _____.

5. చెప్పగా విని రాయండి.

6. పూరించండి.



మిలమిల మంటూ మెరుపులు మెరిసెను.

పెళపెళ మంటూ ఉరుములు ఉరిమెను.

జలజల మంటూ వర్షం కురిసెను.

గలగల మంటూ ఏరులు పారెను.

పకపక మంటూ బకములు నవ్వెను

కిలకిల మంటూ _____ ఎగిరెను.

కళకళ మంటూ _____ పెరుగును.

7. చిత్రానికి తగిన వాక్యం ఏది? ఆలోచించి చెబుతాను.

1. నక్క తనను తాను రాజుగా ప్రకటించుకుంది. ☐
2. కుక్కలన్నీ నక్కతో స్నేహం చేశాయి. ☐
3. కుక్కలు నక్కను తరుముతున్నాయి. ☐



8. చెబుతూ నేర్చుకుందాం.



1. నింగిలోని నెలవంక, కొమ్మమీద గోరువంక
2. అడివిలోన కొండమల్లి ,ఇంటిలోన తీగమల్లి
3. కొయ్య తోటి కీలుబొమ్మ, చిట్టి పాప చేతి బొమ్మ.

9. కింది ఖాళీలను ఒకే అక్షరంతో నింపి చదవండి, రాయండి.

1. దూ ____ గా = _____
2. గంభీ ____ గా = _____
3. నీలి ____ గు = _____
4. అసలు____ గు = _____
5. శరీ ____ = _____



10. నేను నేర్చినవి.

1. కథను చదవగలను ,మార్చి రాయగలను
2. ఆలోచించి జవాబివ్వగలను.
3. నా గురించి రాయగలను.

11. మీకు నచ్చిన నీతి కథను రాయండి.

నేను చదువుతాను

చి మి కి లి పి

వి ది సి వి శి

బి టి జి గి

నిప్పు	కిటికీ	సిరిమల్లె	నిలువుటద్దం
పిడి	మిరియాలు	లిపి	విరులు
చిగురాకు	కితకితలు	జిడు	శిరం
దినచర్య	పినాకపాణి	శిఖ	రివ్వున
వికసించు	శిశిరం	దిగుడు	బావి

గిలక

రంగుల గిలక

రంగు రంగుల చిలక

మిణుగురు పురుగు

మిణుకుమను మిణుగురు పురుగు

మిణుకు మిణుకుమను మిణుగురు పురుగు

చిరు చిరు గాలి
తీయ తీయని మిఠాయి
నిగనిగ నిమ్మ
కిట కిట కిటకి

తొంగి చూసిన జాబిలి
శిల్పి మలిచిన శిల్పం
కలిసి వేసిన పందిరి
చలికి వణికిన చిలక

నేను చదువుతాను

వీ పీ రీ చే నీ

బీ కీ దే గీ

జా సీ శీ మీ లే

నీడ	కీటకం	బీరకాయ	చీమల పుట్ట	
తీపి	వీరుడు	పితాంబరం	జీవనయానం	
పీత	మీగడ	కీలుగుఱ్ఱం	తీయని రాగం	
తీగ	నీలిమ	సీతాఫలం	తీపి కబురు	
నీరు	శీతలం	పీడకల	గీటురాయి	చీపురు కట్ట

మీగడ

పాలమీగడ

ఆవు పాల మీగడ

నీలి మేఘం

నింగి నున్న నీలి మేఘం

నింగిలో నిండుకున్న నీలి మేఘం

వీనుల విందు

చీకటిలో చిరుదీపం

వీరుల విజయం

జీడి పండు జిడ్డు

గీత గీసిన సీత

వీణ మీటిన మీన

నీలి కనుల నీలిమ

పీట మీద దీపం

1. కింది అక్షరాలతో పదాలను రూపొందించండి.

ఉదా: తరువు



2. చదివి చెప్పండి.

ఊరు
చైత్ర
ఈగ
నది
సాధ్యం

అడవి
పక్షులు
బరువు
పొదుపు
నాన్నమ్మ

వరుస
కబుర్లు
జాబిలి
మాటలు
పండుగ

నీలి రంగు
భగ భగ
పాముపుట్ట
కొండ మల్లి
జామ చెట్టు

చింతకాయలు
కిలకిలలు
తల్లిదండ్రులు
దండకారణ్యం
పిండివంటలు

3. కథను చదివి జవాబివ్వండి.

ఒక అడివిలో ఒక ముసలి పులి ఉండేది.దానికి వయసు పై పడటంతో వేటాడే శక్తి తగ్గిపోవడంతో ఒక చెరువు దగ్గర కూర్చునేది.ఒకరోజు దానికి ఒక బంగారు కడియం దొరికింది.పులి నీళ్లు తాగడానికి వచ్చే పోయే బాటసారులకు బంగారు కడియాన్ని తీసుకోండి అని ఆశ చూపించేది.అందరూ పులికి భయపడి పారిపోయేవారు.ఒక లోభియైన బాటసారి మాత్రం కడియంపైన ఆశతో ఆగాడు.పులి బాటసారిని చంపి తినేసింది.



నీతి: దురాశ దుఃఖానికి చేటు

1. ఈ కథలో ఉన్న నీతి ఏమిటి?

---

2. బంగారు కడియానికి ఆశపడినది ఎవరు?

పులి ☐ బాటసారి ☐

3. పులి ఎక్కడ కూర్చునేది?

---

4. సరియైన దానిని గుర్తించి జవాబివ్వండి.

(అ) పులికి బంగారు కడియం దొరికింది ☐

(ఆ) పులి బాటసారిని తినలేదు ☐

(ఇ) బాటసారులు బంగారు కడియానికి ఆశపడ్డారు ☐

5. పులి బాటసారులకు ఏమని ఆశ చూపించేది?

7.1 పొడుపు కథలు

చెయ్యనికుండ
పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం
తియ్యగ నుండు



పైనొక పలక
కిందొక పలక
పలకల నడుమ
మెలికల గిలక



ఈగ ముసరని పండు
ఎర్రనైన పండు
ముట్టుకుంటే మండు



ఆకుపచ్చ
కాయ వగరు
పండితే పసుపు
తింటే తీపి



గోడమీద బొమ్మ
గొలుసుల బొమ్మ
వచ్చే వారికి పోయే వారికి
వడ్డించవమ్మా



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
మా ఇంటికొచ్చింది
తైతక్కలాడింది



గుణింతాలు

◌	◌ా	◌ి	◌ీ	◌ు	◌ూ	◌ృ	◌ౄ
క	కా	కి	కీ	కు	కూ	కృ	కౄ
ఖ	ఖా	ఖి	ఖీ	ఖు	ఖూ	ఖృ	ఖౄ
గ	గా	గి	గీ	గు	గూ	గృ	గౄ
ఘ	ఘా	ఘి	ఘీ	ఘు	ఘూ	ఘృ	ఘౄ
చ	చా	చి	చీ	చు	చూ	చృ	చౄ
ఛ	ఛా	ఛి	ఛీ	ఛు	ఛూ	ఛృ	ఛౄ
జ	జా	జి	జీ	జు	జూ	జృ	జౄ
ఝ	ఝా	ఝి	ఝీ	ఝు	ఝూ	ఝృ	ఝౄ
ట	టా	టి	టీ	టు	టూ	టృ	టౄ
ఠ	ఠా	ఠి	ఠీ	ఠు	ఠూ	ఠృ	ఠౄ
డ	డా	డి	డీ	డు	డూ	డృ	డౄ
ఢ	ఢా	ఢి	ఢీ	ఢు	ఢూ	ఢృ	ఢౄ
ణ	ణా	ణి	ణీ	ణు	ణూ	ణృ	ణౄ
త	తా	తి	తీ	తు	తూ	తృ	తౄ
థ	థా	థి	థీ	థు	థూ	థృ	థౄ
ద	దా	ది	దీ	దు	దూ	దృ	దౄ
ధ	ధా	ధి	ధీ	ధు	ధూ	ధృ	ధౄ
న	నా	ని	నీ	ను	నూ	నృ	నౄ
ప	పా	పి	పీ	పు	పూ	పృ	పౄ
ఫ	ఫా	ఫి	ఫీ	ఫు	ఫూ	ఫృ	ఫౄ
బ	బా	బి	బీ	బు	బూ	బృ	బౄ
భ	భా	భి	భీ	భు	భూ	భృ	భౄ
మ	మా	మి	మీ	ము	మూ	మృ	మౄ
య	యా	యి	యీ	యు	యూ	యృ	యౄ
ర	రా	రి	రీ	రు	రూ	రృ	రౄ
ఱ	ఱా	ఱి	ఱీ	ఱు	ఱూ	ఱృ	ఱౄ
ల	లా	లి	లీ	లు	లూ	లృ	లౄ
వ	వా	వి	వీ	వు	వూ	వృ	వౄ
ళ	ళా	ళి	ళీ	ళు	ళూ	ళృ	ళౄ
స	సా	సి	సీ	సు	సూ	సృ	సౄ
శ	శా	శి	శీ	శు	శూ	శృ	శౄ
ష	షా	షి	షీ	షు	షూ	షృ	షౄ
హ	హా	హి	హీ	హు	హూ	హృ	హౄ
క్ష	క్షా	క్షి	క్షీ	క్షు	క్షూ	క్షృ	క్షౄ

గుణింతాలు

ృ	ౄ	ౢ	ా	ీ	ూ	ం	ః
కృ	కౄ	కౢ	కా	కీ	కూ	కం	కః
ఖృ	ఖౄ	ఖౢ	ఖా	ఖీ	ఖూ	ఖం	ఖః
గృ	గౄ	గౢ	గా	గీ	గూ	గం	గః
ఘృ	ఘౄ	ఘౢ	ఘా	ఘీ	ఘూ	ఘం	ఘః
చృ	చౄ	చౢ	చా	చీ	చూ	చం	చః
ఛృ	ఛౄ	ఛౢ	ఛా	ఛీ	ఛూ	ఛం	ఛః
జృ	జౄ	జౢ	జా	జీ	జూ	జం	జః
ఝృ	ఝౄ	ఝౢ	ఝా	ఝీ	ఝూ	ఝం	ఝః
టృ	టౄ	టౢ	టా	టీ	టూ	టం	టః
ఠృ	ఠౄ	ఠౢ	ఠా	ఠీ	ఠూ	ఠం	ఠః
డృ	డౄ	డౢ	డా	డీ	డూ	డం	డః
ఢృ	ఢౄ	ఢౢ	ఢా	ఢీ	ఢూ	ఢం	ఢః
ణృ	ణౄ	ణౢ	ణా	ణీ	ణూ	ణం	ణః
తృ	తౄ	తౢ	తా	తీ	తూ	తం	తః
థృ	థౄ	థౢ	థా	థీ	థూ	థం	థః
దృ	దౄ	దౢ	దా	దీ	దూ	దం	దః
ధృ	ధౄ	ధౢ	ధా	ధీ	ధూ	ధం	ధః
నృ	నౄ	నౢ	నా	నీ	నూ	నం	నః
పృ	పౄ	పౢ	పా	పీ	పూ	పం	పః
ఫృ	ఫౄ	ఫౢ	ఫా	ఫీ	ఫూ	ఫం	ఫః
బృ	బౄ	బౢ	బా	బీ	బూ	బం	బః
భృ	భౄ	భౢ	భా	భీ	భూ	భం	భః
మృ	మౄ	మౢ	మా	మీ	మూ	మం	మః
యృ	యౄ	యౢ	యా	యీ	యూ	యం	యః
రృ	రౄ	రౢ	రా	రీ	రూ	రం	రః
ఱృ	ఱౄ	ఱౢ	ఱా	ఱీ	ఱూ	ఱం	ఱః
లృ	లౄ	లౢ	లా	లీ	లూ	లం	లః
వృ	వౄ	వౢ	వా	వీ	వూ	వం	వః
ళృ	ళౄ	ళౢ	ళా	ళీ	ళూ	ళం	ళః
సృ	సౄ	సౢ	సా	సీ	సూ	సం	సః
శృ	శౄ	శౢ	శా	శీ	శూ	శం	శః
షృ	షౄ	షౢ	షా	షీ	షూ	షం	షః
హృ	హౄ	హౢ	హా	హీ	హూ	హం	హః
క్షృ	క్షౄ	క్షౢ	క్షా	క్షీ	క్షూ	క్షం	క్షః

Standard 3 - Telugu Reader - Term-I
Textbook Development Team

Subject Expert

Dr. T. Rajeswari, HOD,
Department of Telugu,
Barathi womens college
Chennai-108.

Reviewer

Dr. M. Murali, Asst professor,
Department of Telugu, Presidency college
Chennai-05.

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

List of Authors

Dr. G.Vasundara, PG Asst,
SKPD Boys Hr. Sec. School, Sowcarpet,
Chennai.

Dr. P. Bhavani, PG Asst,
KTCT Girls Hr. Sec. School, Sowcarpet,
Chennai.

A. Munirathnam, PG Asst,
Govt. Hr. Sec. School, KG kandigai,
Tiruvallur District.

P.Babu, Telugu pandit
SKDT Hr. Sec. School, Villivakkam,
Chennai-49.

M. Sukanya, BT Asst
GHS, Kottambedu, Poonamallee block,
Tiruvallur District.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Praveen, Designer

A. Jayaseelan, Designer

Illustration

K. Jayaraj, (Drawing Master)
Dr. GMTTV. Hr. Sec. School.
Chennai-79
Durai

Wrapper Design

Kathir Arumugam

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at: